
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం


మన అంకుశం


సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 50 | బుధవారం 8 ఏప్రిల్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# ఎలక్ట్రానిక్ బస్సుల వినియోగం పెంచాలి





### రోడ్ల కనెక్టివిటీతో ఎకనామిక్ యాక్టివిటీ

### జాతీయ రహదారుల నిర్మాణంతోనే జాతి నిర్మాణం

### రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టుల సమీక్షలో సీఎం చంద్రబాబు

**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 8):** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చేలా జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణం జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. జాతీయ రహదారులు రాష్ట్రంలోని పోర్టులతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలను కనెక్ట్ చేసేలా నిర్మాణం చేపట్టాలని సూచించారు. సచివాలయంలో బుధవారం రహదారులు భవనాలు, రవాణా, జాతీయ రహదారి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో రోడ్ల నిర్వహణ, పాత్ హోల్ ఫ్రీ రహదారులు, ఈవీ బస్సుల వినియోగం, వివిధ రాష్ట్రాలను అనుసంధానించేలా జాతీయ రహదారి ప్రాజెక్టుల నిర్మాణంపై సమీక్షలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాష్ట్రంలో రహదారుల నిర్వహణ పటిష్టంగా ఉండాలి. మొత్తంగా 45,433 కిలోమీటర్ల మేర రోడ్లు ఉంటే... వాటిల్లో ఏటా 10,238 కిలోమీటర్ల మేర నిరంతర నిర్వహణ చేయాల్సి ఉంది. ప్రజలకు రోడ్ల వల్ల ఇబ్బంది లేకుండా చూడాలి. రోడ్ల నిర్వహణ అనేది నిరంతర ప్రక్రియగా చేపట్టాలి. ఎక్కడైనా రోడ్లకు గుంతలు పడితే... వాటినే వెంటనే సరిదిద్దితే ఇక ఇబ్బందులు ఉండవు. రోడ్ల నిర్వహణలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎలాంటి పద్ధతులను అవలంబిస్తున్నారనే అంశాన్ని అధ్యయనం - మిగతా2లో

## రేపు బాపట్ల జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన


### రైతులకు పట్టాదారు పుస్తకాలు పంపిణీ చేయనున్న సీఎం

### రాష్ట్రంలో ఇప్పటి వరకూ 22.79 లక్షల రైతులకు పాసుపుస్తకాల అందజేత

## ఏపీలో పర్యాటక రంగానికి అపార అవకాశాలు

### -- ముంబయి వేదికగా మంత్రి కందుల దుర్గేష్






**(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 8):** ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగానికి అపార అవకాశాలు ఎక్కువగా వున్నాయని, పారిశ్రామిక వేత్తలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ముంబయిలోని గ్రాండ్ హయత్ హోటల్ లో బుధవారం జరిగిన 21వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ సౌత్ ఏషియాకు మంత్రి దుర్గేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీ నూతన పర్యాటక పాలసీ 2024--29 పై ఇన్వెస్టర్లతో మంత్రి దుర్గేష్ కీలక చర్చలు. పర్యాటక రంగానికి 'పారిశ్రామిక హోదా'పై దేశీ, విదేశీ ప్రతినిధులకు అవగాహన. ఏపీలో పెట్టుబడులు పెట్టాలని ప్రముఖ హోటల్స్ అధినేతలకు ఆహ్వానం పలకనున్న మంత్రి దుర్గేష్. పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టే ఇన్వెస్టర్లకు కూటమి ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. మంత్రి దుర్గేష్ తో పాటు పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ ముంబయి వెళ్లారు.

## భవానీపూర్ అసెంబ్లీ స్థానానికి మమత నామినేషన్



## రిక్రూట్మెంట్ బోర్డు ద్వారానే జోనల్ల పోస్టుల భర్తీ

### వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 8): జోనల్ స్థాయి ఉద్యోగ నియామకాల ప్రక్రియలో మరింత పారదర్శకత పెంచే విషయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కీలక నిర్ణయాన్ని తీసుకుంది. రాష్ట్రంలోని 4 జోనల్ల కార్యాలయాలపై ఒత్తిడి తగ్గించే ఉద్దేశంతో కూడా జోనల్ల స్థాయి పోస్టుల భర్తీకి సంబందించిన నోటిఫికేషన్ జారీ నుంచి ఎంపిక జాబితా ఖరారు వరకు ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ రక్రూటుమెంటు బోర్డు (ఏపీఎంఎస్ఆర్బీ ) ద్వారా జరుగుతుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఇకపై ఇచ్చే నోటిఫికేషన్ల జారీకి  ఈ నిర్ణయం అమల్లోనికి వస్తుందని చెప్పారు. జీరో వెకెన్సీ కింద పోస్టుల భర్తీని ఎప్పటికప్పుడు చేబడుతున్నందున కొత్త నిర్ణయం ద్వారా త్వరితగతిన నియామకాలు పూర్తవుతాయని, పాదదర్శకత మరింత పెరుగుతుందని మంత్రి వేడిక్కడ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. స్టాఫ్ నర్సులు, రేడియోగ్రాఫర్స్, ఫార్మసీ అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్, - మిగతా2లో

**ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం అభివృద్ధికి రూ.170 కోట్లతో భారీ ప్రణాళిక**

**ఖేలో ఇండియా నిధులతో స్టేడియం అభివృద్ధి పనులకు ఎంపీ కేశినేని చిన్ని, తో కలసి శంకుస్థాపన చేసిన రాష్ట్ర రవాణా, క్రీడలు శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



## రాష్టంలో క్రీడల అభివృద్ధి లక్ష్యం

**అంకుశం స్పోర్ట్స్ ప్రతినిధి, విజయవాడ :లిఏప్రిల్ 8**

రాష్ట్రంలో క్రీడాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని అన్ని క్రీడలను అభివృద్ధి చేయాలన్నదే తమ ప్రభుత్వం లక్ష్యమనిరాబోయే మూడు సంవత్సరాలలో ప్రతి నగరం, పట్టణం, గ్రామాల్లో క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ క్రీడారంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలిపేలా కృషి చేస్తున్నామని రాష్ట్ర రవాణా, క్రీడలు శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. - మిగతా2లో

# రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి లక్ష్యం






-మొదటిపేజీ తరువాయి

ఖేలో ఇండియా నిధులు రూ.19 కోట్ల వ్యయంతో విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ కార్పొరేషన్ (ఐజీఎంసీ) స్టేడియం లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, క్రీడలు శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా, నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, శాప్ ఎండీ భరణి తదితరులతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, క్రీడలు శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... పార్లమెంట్ ఉభయసభల్లో అమరావతికి చట్టబద్ధత కల్పించిన శుభ సందర్భంలో ఈ కార్యక్రమం జరగడం విశేషమన్నారు. విజయవాడ నగరానికి ఎంతో భావోద్వేగ అనుబంధం కలిగిన ఐ జి ఎం సి స్టేడియం అభివృద్ధిని గత ప్రభుత్వం ఐదేళ్లపాటు నిర్లక్ష్యం చేసిందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత క్రీడలకు మరలా ప్రాధాన్యత పెరిగిందని, క్రీడాకారులకు గుర్తింపు లభిస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా వసతుల కల్పన దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అదే రీతిలో విజయవాడలోని ఐజీఎంసీ స్టేడియం అభివృద్ధికి మొత్తం సుమారు రూ. 160 నుండి రూ. 170 కోట్ల వరకు మూడు దశల్లో వ్యయం చేయనున్నట్లు తెలిపారు. ఇందులో ఖేలో ఇండియా ద్వారా రూ.20 కోట్లు, శాప్ ద్వారా రూ. 20 కోట్లు, మిగిలిన నిధులు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సమకూరనున్నాయని వెల్లడించారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఉన్న విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) నేతృత్వంలో శాప్, నగర పాలక సంస్థ సమన్వయంతో స్టేడియం అభివృద్ధి జరుగుతుండటం అభినందనీయమన్నారు. రాబోయే మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామం, పట్టణం, నగరంలో క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ ఆంధ్రప్రదేశ్‌ను క్రీడా రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దుతామని తెలిపారు పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ... విజయవాడ వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమని, అమరావతి రాజధానిగా శాశ్వత గుర్తింపు రావడంతో నగరానికి మరింత అభివృద్ధి అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ నగరాల్లో క్రీడా వసతులు మెరుగుపడుతున్నాయని తెలిపారు. స్టేడియాన్ని సుమారు రూ.185 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. అమరావతిలో 2500 ఎకరాల్లో స్పోర్ట్స్ సిటీ, అలాగే స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 2029 నాటికి విజయవాడ, అమరావతిలో నేషనల్ గేమ్స్ నిర్వహించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని కేశినేని శివనాద్ అన్నారు రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు, క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తున్నందుకు రాష్ట్రంలోని వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డిని, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ని ఘనంగా గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దే రామ్మోహన్,రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ డా. జీ. లక్ష్మీశ, నగర పాలక సంస్థ కమిషనర్ హెచ్ ఎం. ధ్యానచంద్ర,, శాప్ వీసీ అండ్ ఎండీ ఎస్. భరణి, అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి కోనేరు హంపి, మార్కొలైన్స్ పేవ్‌మెంట్స్ టెక్నాలజీస్ లిమిటెడ్ డైరెక్టర్ వెల్లంకి రేవంత్, కృష్ణాజిల్లా గ్రంథాలయ పరిషత్తు ఛైర్మన్ ఎంఎస్ బేగ్, శాప్ డైరెక్టర్లు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# భవానీపుర్ అసెంబ్లీ స్థానానికి మమత నామినేషన్



బంగాల్ రాజకీయాల్లో మరోసారి హైవోల్టేజ్ పోరుకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ భవానీపుర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బుధవారం తన నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. భారీ ర్యాలీ మధ్య అలిపుర్ సర్వే భవన్‌కు చేరుకున్న ఆమె, పార్టీ కార్యకర్తల నినాదాల నడుమ నామినేషన్ సమర్పించారు. కాళీఘాట్‌లోని తన నివాసం నుంచి ప్రారంభమైన రోడ్‌షోలో మమతా బెనర్జీ సుమారు 800 మీటర్లు నడుచుకుంటూ వెళ్లారు. మార్గమధ్యంలో అభిమానులకు చేతులు జోడించి అభివాదం చేశారు. తన జీవితంలో అన్నీ ఇక్కడి నుంచే ప్రారంభమయ్యాయని, తాను భవానీపుర్‌లోనే పుట్టి పెరిగానంటూ భావోద్వేగంగా స్పందించారు. అయితే ఈసారి భవానీపూర్ పోరు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఎందుకంటే, ఆమెకు ప్రత్యర్థిగా బీజేపీ నాయకుడు, ప్రతిపక్ష నేత సువేందు అధికారి రంగంలో ఉన్నారు. ఇప్పటికే 2021 అసెంబ్లీ ఎన్నికల్లో నందిగ్రామ్‌లో మమతా బెనర్జీని ఓడించిన సువేందు అధికారి, ఈసారి భవానీపుర్‌లో కూడా ఆమెను ఎదుర్కొంటున్నారు. దీంతో ఈ పోటీపై రాష్ట్రవ్యాప్తంగా ఉత్కంఠ నెలకొంది. 2021లో నందిగ్రామ్‌లో ఓటమి తర్వాత మమతా బెనర్జీ భవానీపుర్ ఉపఎన్నికలో విజయం సాధించిన విషయం తెలిసిందే. అప్పట్లో ఎమ్మెల్యే సొభాందేబ్ చట్టోపాధ్యాయ తన పదవికి రాజీనామా చేసి ఆమెకు అవకాశం కల్పించారు. ఇప్పుడు అదే భవానీపుర్ నుంచి మమతా మళ్లీ పోటీకి దిగడం గమనార్హం. ఇదిలా ఉంటే, సువేందు అధికారి ఏప్రిల్ 2న తన నామినేషన్ దాఖలు చేశారు. ఆ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య ఆయనతో కలిసి హాజరయ్యారు. ఈ ఎన్నికల్లో సువేందు అధికారి భవానీపూర్‌తో పాటు నందిగ్రామ్ నుంచి కూడా పోటీ చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మమతా బెనర్జీ ఇప్పటికే పలు సభలు నిర్వహిస్తున్నారు. బీజేపీని "బంగాలీ సంస్కృతికి బాహ్య శక్తి"గా చిత్రీకరిస్తూ విమర్శలు చేస్తున్నారు. "ఎగ్ అండ్ ఫిష్" వ్యాఖ్యలతో ప్రాంతీయ భావోద్వేగాలను ప్రస్తావిస్తున్నారు. అలాగే ఇతర రాష్ట్రాల్లో బంగాలీ కార్మికులపై జరుగుతున్న దాడుల అంశాన్ని కూడా ఆమె ప్రచారంలో ప్రస్తావిస్తున్నారు. ఇక తృణమూల్ కాంగ్రెస్ తమ ఎన్నికల ప్రచారంలో సంక్షేమ పథకాలపై దృష్టి పెట్టింది. ముఖ్యంగా లక్ష్మీర్ భండార్ పథకాన్ని హైలైట్ చేస్తోంది. ఈ పథకం కింద సాధారణ వర్గ మహిళలకు నెలకు రూ.1500, ఎస్సీ/ఎస్టీ మహిళలకు రూ.1700 ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించింది. అలాగే నిరుద్యోగ యువతకు కూడా నెలకు రూ.1500 అందిస్తామని హామీ ఇస్తోంది. మరోవైపు, బీజేపీ అక్రమ వలసదారుల అంశాన్ని ప్రధాన అజెండాగా తీసుకుని ప్రచారం సాగిస్తోంది. నందిగ్రామ్ ఫలితాన్ని భవానీపుర్‌లో పునరావృతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. సువేందు అధికారి నామినేషన్ సందర్భంగా మాట్లాడిన అమిత్ షా, "ఈసారి ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదు. ఎవరూ ఓటర్లను అడ్డుకోలేరు. టీఎంసీని బంగాళాఖాతంలో కలిపేయాలి" అంటూ కార్యకర్తల్లో జోష్ నింపారు. నామినేషన్ సందర్భంగా మమతా బెనర్జీతో పాటు పలువురు పార్టీ నేతలు, కుటుంబ సభ్యులు హాజరయ్యారు. కోల్?కతా మేయర్ ఫిర్హాద్ హాకీం సతీమణి రూబీ హాకీం, స్థానిక నేతలు కూడా పాల్గొన్నారు. భవానీపుర్ ప్రాంతాన్ని మినీ ఇండియాగా అభివర్ణిస్తూ, వివిధ మతాలు, భాషల ప్రజలు కలిసి జీవిస్తున్న ప్రాంతమని టీఎంసీ ప్రచారం చేస్తోంది.

అయితే ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించడంపై మమతా బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. "చాలా మంది పేర్లు ఓటర్ లిస్ట్ నుంచి తొలగించారు. ఎందుకు ఇలా జరిగిందో అర్థం కావడం లేదు. ఈ విషయంపై మేము మళ్లీ కోర్టును ఆశ్రయిస్తాం" అని ఆమె తెలిపారు. ఈసారి బంగాల్? అసెంబ్లీకి మొత్తం 294 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# కాల్పుల విరమణ శాశ్వత శాంతికి దారి తీస్తుంది

అమెరికా- ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని భారత్ స్వాగతించింది. రెండు వారాల కాల్పుల విరమణ పశ్చిమాసియాలో శాశ్వత శాంతికి దారి తీస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ మేరకు విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. యుద్ధం వల్ల ఆ ప్రాంతంలో ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొంది. ప్రపంచ ఇంధన సరఫరాతో పాటు అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థల్లో తీవ్ర అంతరాయం ఏర్పడిందని తెలిపింది. ఉద్రిక్తతలు తగ్గించడానికి చర్చలు, దౌత్యపరమైన సంప్రదింపులే సరైన మార్గాలని వెల్లడించింది. అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగాలని తాము కోరుకుంటున్నట్లు విదేశాంగశాఖ స్పష్టం చేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టెహ్రాన్‌తో రెండు వారాల కాల్పుల విరమణ, సైనిక చర్యను నిలిపివేస్తున్నట్లు ప్రకటించిన తర్వాత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈ సలహాను జారీ చేసింది. అలాగే, హర్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకల గురించి భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మాట్లాడారు. ఇప్పటికే అనేక నౌకలు హర్మూజ్ జలసంధిని దాటాయని, గల్ఫ్ దేశాల్లోని భాగస్వాములందరితో సంప్రదింపులు కొనసాగుతున్నాయని చెప్పారు. భారత నౌకలను వీలైనంత త్వరగా వెనక్కి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో కీలక పరిణామం జరిగింది. ఇరాన్, అమెరికా రెండూ రెండు వారాల పాటు ఘర్షణలకు విరామం ప్రకటించాయి. హర్మూజ్ జలసంధిని రెండు వారాల పాటు తాత్కాలికంగా తెరుస్తున్నట్లు ఇరాన్? విదేశాంగ మంత్రి సయ్యద్? అబ్బాస్ కూడా ప్రకటించారు. అంతకుముందు, చమురు రవాణా మార్గానికి కీలకమైన హర్మూజ్? జలసంధిని తెరిచేందుకు ఇరాన్? అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్? కూడా ప్రకటించారు. దీంతో ఆ దేశంపై రెండు వారాల పాటు ఎటువంటి దాడులు చేయబోమని ఆయన స్పష్టం చేశారు. అయితే, యుద్ధ ముగింపునకు పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఫీల్డ్ మార్షల్ అసీమ్ మునీర్ తనతో చర్చలు జరిపారని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్‌పై దాడులు నిలిపివేయాలని తనను కోరారని చెప్పారు.

**భారతీయులకు వీజూూ అడ్వైజరీ**

ఇదిలా ఉండగా, కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన కొద్ది గంటల తర్వాత టెహ్రాన్?లోని భారత రాయబార కార్యాలయం ఓ అడ్వైజరీ జారీ చేసింది. వీలైనంత త్వరగా భారత పౌరులు ఇరాన్? విడిచి రావాలని సూచించింది. ఎంబసీ అధికారుల సూచనతో సురక్షిత మార్గాల ద్వారా రావాలని వెల్లడించింది. అయితే, భారత ఎంబసీని సంప్రదించకుండా ఎవరూ సరిహద్దువైపు వెళ్లవద్దని పేర్కొంది. "పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా, ఇరాన్‌లో ఉన్న భారత పౌరులు, రాయబార కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలి. వారు సూచించిన మార్గాలను ఉపయోగించి, త్వరితగతిన ఇరాన్ నుంచి నిష్క్రమించాలి." అని భారత రాయబార కార్యాలయం ఎక్స్?లో పోస్ట్ చేసింది. అలాగే, అత్యవసర పరిస్థితుల దృష్ట్యా ఎంబసీ హెల్ప్?లైన్? నెంబర్లు, ఈమెయిల్? ఐడీని అందుబాటులో ఉంచింది.

భారత ఎంబసీ హెల్ప్‌లైన్లు నంబర్లు: 989128109115, 989128109109, 989128109102, 989932179359

ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో ఘర్షణలు తలెత్తినప్పుడు విద్యార్థులతో సహా దాదాపు 9,000 మంది భారతీయులు ఇరాన్‌లో ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. అయితే, ఇప్పటివరకు దాదాపు 1,800 మంది భారతీయులు స్వదేశానికి తిరిగి వచ్చినట్లు పేర్కొన్నాయి. ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 28న అమెరికా- ఇజ్రాయెల్? జరిపిన సంయుక్త దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మృతిచెందారు. ఆయనతో పాటు మరికొంత మంది ఉన్నతాధికారులు కూడా చనిపోయారు. ?అందుకు, ప్రతీకార చర్యగా ఇస్లామిక్ రిపబ్లిక్ యుద్ధానికి దిగింది. దీంతో ఈ యుద్ధం మొత్తం గల్ఫ్ ప్రాంతానికి విస్తరించింది.

## ఎలక్ట్రానిక్ బస్సుల వినియోగం పెంచాలి

-మొదటిపేజీ తరువాయి

చేయాలి. ఆర్ అండ్ బీ రహదారుల మెయింటెనెన్స్ కోసం నిధుల కొరత లేకుండా చూడాలి. వివిధ ప్రాంతాల్లో భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేసి దాని ఆధారంగా రహదారుల నిర్మాణం జరగాలి. రహదారి నిర్వహణకు ప్రామాణికతను నిర్దేశించాలి. స్థానికంగా భౌగోళిక పరిస్థితులు, వాతావరణం అంశాలను పరిగణనలోకి తీసుకుని రోడ్ల నిర్వహణలో చర్యలు చేపట్టాలి. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు, బ్లాక్ కాటన్ సాయిల్ ఉన్న చోట హైబ్రీడ్ మోడల్ లో బీటీ లేదా వైట్ ట్యాప్ రోడ్ల నిర్మాణం చేపడితే బాగుంటుంది. కాలువలు ఉన్న 570 కిలోమీటర్ల మేర రహదారులు పదే పదే ధ్వంసం అవుతున్నాయి. ఇలాంటి ప్రాంతాల్లో ఏ మెటీరియల్‌తో రోడ్ల నిర్మాణం జరిగితే బాగుంటుందనేది ఆలోచన చేయాలి. దీనిపై యూనివర్శిటీల్లో అధ్యయనం చేయిస్తే కొత్త ఆవిష్కరణలు వస్తాయి. గోదావరి పుష్కరాలను దష్టిలో పెట్టుకుని గోదావరి, కష్ణా, గుంటూరు జిల్లాల్లో రోడ్ల మరమ్మతులు చేపట్టండి. గోదావరి జిల్లాలు, కష్ణా, గుంటూరు జిల్లాల్లో మొత్తంగా 471 గ్రామాల్లో రోడ్లను మరమ్మత్తులు చేపట్టాలి. గ్రేటర్ రాజమహేంద్రవరం పరిధిలో చేపట్టే రోడ్ల అభివద్ధి అనేది అన్ని ప్రాంతాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా పనులు చేపట్టాలి. పుష్కరాలకు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో రూ.400 కోట్లతో 531 కిలోమీటర్ల పొడవైన రహదారులను అభివద్ధి చేయాలి. దీని కోసం సాస్కీ నిధులను వినియోగించుకోవాలి. కుంభమేళా తరహాలో పుష్కరాలకు నిధులు ఇవ్వాలని కోరుతూ కేంద్రానికి లేఖ రాయాలని' అని సీఎం సూచించారు. 'అతి తక్కువ వ్యయంతో ప్రజా రవాణా అందుబాటులోకి రావాలి. దీనికి ఈవీ బస్సుల వినియోగం సరైన మార్గం. క్లీన్ ఫ్యూయెల్ వినియోగం ఎక్కువ జరిగితే ఖర్చు తగ్గుతుంది. ఫలితాలు ప్రజలకు అందుతాయి. సోలార్ పవర్ ను సమర్థంగా నిర్వహించడం ద్వారా విద్యుత్ కొనుగోలు ధరను సుమారు రూ.1 మేర తగ్గించ గలిగాం. కాస్ట్ ఆప్టిమైజేషన్ ఆఫ్ ఫ్యూయల్ విధానంపై దష్టి సారిస్తే తక్కువ ఖర్చు.. ఎక్కువ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. ఈవీ బస్సులకు కిలోమీటరుకు రూ.72 వ్యయం అవుతోంది. వివిధ మోడళ్లను అధ్యయనం చేసి అతి తక్కువ వ్యయంతో ఈవీలను ఆపరేట్ చేయాలి. ఛార్జింగ్ స్టేషన్లు, బ్యాటరీ స్టాండర్డైజేషన్ లాంటి అంశాలను పరిశీలించాలి. అన్నీ కేటగిరీల్లోనూ ఏసీ ఈవీ బస్సులే ఉండాలి. ఈ సైకిళ్ల వినియోగం మరింతగా పెంచేలా ప్రమోట్ చేయాలి. ఈ--సైకిళ్లు మాస్ ట్రాన్ పోర్టుగా మారేంతగా ప్రజలకు అవగాహన కల్పించాలని' సీఎం స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశానికి మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం, జాతీయ రహదారుల సంస్థ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## రేపు బాపట్ల జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన

(అంకుశం, అమరావతి, ఏప్రిల్ 8): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం బాపట్ల జిల్లా, వేమూరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొని రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను అందిస్తారు. గత ప్రభత్వం నిర్వహించిన రీ సర్వే తప్పుల తడకగా ఉండటంతో కూటమి ప్రభుత్వం ఆ తప్పులను సరి చేస్తోంది. గత ముఖ్యమంత్రి పొలం హద్దుల కోసం పాతే రాళ్లపైనా, రైతులకు ఇచ్చే పట్టాదారుపుస్తకాలపై తన ఫోటోలను ముద్రించుకున్నారు. వీటన్నింటినీ కూటమి ప్రభుత్వం ప్రక్షాళన చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 16,816 గ్రామాల్లో రీ సర్వే చేయాల్సి ఉండగా, ఇప్పటికే 6,976 గ్రామాల్లో సర్వే పూర్తైంది. ఈ ఏడాది చివరి నాటికి రీ సర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యం విధించుకుంది. దీంతో పాటు ఈ ఏడాది ప్రారంభం నుంచి ప్రభుత్వం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను రాజముద్రతో అందిస్తోంది. జనవరి నెలలో 4,783 గ్రామాల్లో 18.77 లక్షల పాస్ పుస్తకాలు, ఫిబ్రవరిలో 279 గ్రామాల్లో 1,16,129 పాస్ పుస్తకాలు, మార్చిలో 299 గ్రామాల్లో 1,29,298 పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రభుత్వం అందించింది. జనవరి నుంచి 5,717 గ్రామాల్లో 22.79 లక్షల పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు ప్రభుత్వం అందించింది. మార్చి 2027 నాటికి 7,518 సిగ్నల్ గ్రామాల్లో 47,02,000 పాస్ పుస్తకాలు, ఏప్రిల్ 2027 కల్లా 2,438 నాన్ సిగ్నల్ గ్రామాల్లోని 15,02,000 పాస్ పుస్తకాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మొత్తంగా 9,956 గ్రామాల్లో 62,04,000 పాస్‌బుక్స్ కొత్తవి ఇవ్వాల్సి ఉంది. బాపట్ల జిల్లాలోని 8 మండలాల్లో 3,658 పాస్ పుస్తకాలు, అలాగే వేమూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని 1,795 పాస్ పుస్తకాలను గురువారం పంపిణీ చేయనున్నారు. అంతేకాదు... రైతులకు తెలియకుండా భూ రికార్డులు మార్పిడి చేయలేని విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. బ్లాక్ చైన్ టెక్నాలజీనీ అమల్లోకి తెస్తోంది. ఈ విధానం ద్వారా రికార్డులు ట్యాంపర్ చేయాలన్నా, తారుమారు చేయాలన్నా అసాధ్యం.

## రిక్రూట్మెంట్ బోర్డు ద్వారానే జోనళ్ల పోస్టుల భర్తీ

-మొదటిపేజీ తరువాయి

స్టాటిస్టికల్ ఆఫీసర్, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్లు, మెడికల్ రికార్డు టెక్నిషియన్ పోస్టుల భర్తీ జోనళ్ల వారీగా ప్రస్తుతం జరుగుతోంది. జోన్--1, జోన్--2, జోన్--3, జోన్ --4 కింద విశాఖ రాజమహేంద్రవరం, గుంటూరు, కడపలోని కార్యాలయాల కేంద్రంగా సదరు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు వెలువడుతున్నాయి. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, అభ్యంతరాల స్వీకరణ ఎంపిక జాబితా ఖరారు, కౌన్సెలింగ్ పోస్టింగు ఉత్తర్వుల జారీ ప్రాంతీయ కార్యాలయాల ద్వారానే జరుగుతోంది. ఈ క్రమంలో పోస్టుల భర్తీ తీరుపై పలు సందర్భాల్లో విమర్శలు వస్తున్నాయి. ఈ మధ్యన రాజమహేంద్రవరం జోనల్ కార్యాలయం ద్వారా 310 వరకు నర్సుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వగా 12,000 వరకు దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుల్లో పేర్కొన్న అర్హతలు, సీనియార్టీ, ఇతర వివరాలను నిశితంగా పరిశీలించేందుకు 3 నెలల వరకు సమయం పట్టింది.. ఇలా పోస్టుల సంఖ్య అనుసరించి వచ్చే దరఖాస్తుల ప్రకారం ఎంపిక జాబితా ప్రకటించేందుకు ఎక్కువ సమయం పడుతోంది. ఈ జోనళ్ల కార్యాలయంలో రికార్డు అసిస్టెంటు నుంచి సూపర్నెంటెండెంట్ల వరకు కలిపి సగటున 15 మంది వరకు ఉంటున్నారు. రిక్రూట్మెంటు బోర్డులో దరఖాస్తుల పరిశీలన దగ్గర నుంచి ఎంపికచేసిన వారి జాబితా ఖరారు వరకు తీసుకోవాల్సిన చర్యలపై బోర్డులో స్పష్టమైన విధానం అమల్లో ఉంది. ఈ బోర్డు ద్వారా రాష్ట్ర సాయి నియామకాలు (మెడికల్ ఆఫీసర్లు, అసిస్టెంటు ప్రొఫెసరు, సైక్రియాటిస్టులు, ఇతర పోస్టులు) జరుగుతున్నాయి. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ ఆయుష్ హెచ్ ఓ డీ కార్యాలయాల నుంచి ఇండెంట్ల ఆధారంగా రిక్రూటుమెంట్ బోర్డు నోటిఫికేషన్లు జారీచేసి, సదరు పోస్టుల ఎంపిక జాబితా ఖరారు వరకు చర్యలు తీసుకుంటోంది. తాజాగా డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ పరిధిలోని 482 వైద్యుల నియామకాలు ఇదే విధంగా జరిగాయి. సరిగ్గా అదే విధానాన్ని జోనళ్ల స్థాయి పోస్టుల భర్తీలోనూ అనుసరించేలా ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ రిక్రూటుమెంటు బోర్డు ద్వారా గత 2024 జూన్ నుంచి మార్చి, 31 2026 వరకు 2,310 నియామకాలు జరిగాయి. త్వరలో బోధనాసుపత్రుల్లో 317 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీ జరగబోతుందన్నారు.

## తమిళనాడు, కేరళ, బెంగాల్, అసోంలో గెలుపెవరిది?

తమిళనాడు, పశ్చిమబెంగాల్, కేరళ, అస్సాంలో ఈ నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికలపై ఇప్పటికే పలు సర్వే సంస్థలు ఓటర్ల నుంచి అభిప్రాయ సేకరణలు చేసి ఫలితాలు ప్రకటించాయి. ఇప్పుడు సీఓటర్ సంస్థ తన తాజా సర్వేలో ఆయా రాష్ట్రాల్లో తాజాగా మారిన పరిస్థితుల ఆధారంగా మరింత పక్కాగా తన సర్వే ఫలితాలను వెల్లడించింది. సీఓటర్ తాజాగా నిర్వహించిన తాజా ఒపీనియన్ పోల్ ఫలితాలు ఎలా ఉన్నాయో ఓసారి చూద్దాం.. సి-వోటర్ ఒపీనియన్ పోల్ ప్రకారం తమిళనాడులో పోటీ హోరాహోరీగా కొనసాగుతోంది. అధికార డీఎంకే కూటమి 41 శాతం ఓట్లతో ముందంజలో ఉండగా, దాని తర్వాతి స్థానంలో 38 శాతం ఓట్లతో అన్నాడీఎంకే కూటమి ఉంది. విజయ్ కొత్త పార్టీ టీవీకేకు అధికారం సంగతి తర్వాత.. కనీస సీట్లు రావడం కూడా కష్టమేనని తేలిపోయింది. పశ్చిమబెంగాల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ 44 శాతం ఓట్లతో ముందంజలో కనిపిస్తోంది. బీజేపీకి 40 శాతం దక్కే అవకాశం ఉందని సర్వేలో తేలింది. అలాగే అస్సాంలో మరోసారి బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు ఖాయంగా కనిపిస్తోందని సీఓటర్ ఒపీనియన్ పోల్ తేల్చింది. అస్సాంలో, బీజేపీ కూటమి 48 శాతం ఓట్లతో ఆధిక్యంలో ఉండగా, కాంగ్రెస్ కూటమి 35శాతం ఓట్లు మాత్రమే సాధించే అవకాశం ఉందని ఈ సర్వేలో తేలింది. చివరిగా కేరళలో ఈసారి అధికార మార్పిడి తప్పేలా లేదు. అధికార ఎల్డీఎఫ్ కు 36 శాతం ఓట్లు మాత్రమే లభిస్తున్నాయని సీఓటర్ సర్వే తెలిపింది. విపక్ష యూడీఎఫ్ మాత్రం 40 శాతం ఓట్లతో ఆధిక్యంలో ఉన్నట్లు తేలింది. ఈ నాలుగు రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో ఫలితాలు మే 4న వెలువడనున్నాయి.

# ప్రజా సమస్యలు పరిష్కరించండి

– ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహణ"

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 8 :**ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వ ప్రతిష్టను పెంచేందుకు అధికారులు కృషి చేయాలని ప్రజల నుంచే ప్రతి ఫిర్యాదును పరిశీలించి సమస్య పరిష్కరించాలని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్అధికారులకు ఆదేశించారు. అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం లోనిఉరవకొండలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఈరోజు నిర్వహించిన "ప్రజాదర్బార్" కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ఆర్థిక ఒ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన





ప్రజలు, నాయకులు తమ సమస్యలను మంత్రివర్యులకు తెలియపరిచారు. మంత్రి స్వయంగావారి సమస్యలను శ్రద్ధగా విని వినతిపత్రాలను స్వీకరించిన వెంటనే. ఫోన్ ద్వారా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన మంత్రి ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తమ ప్రభుత్వానికి అభివృద్ధి మరియు సంక్షేమం రెండూ సమానంగా ముఖ్యమని, అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటూ, రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రివర్యులు పేర్కొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రజలు సహకరించాలి: ఎంపీడీవో



**రాప్తాడు అంకుశం న్యూస్ ఏప్రిల్ 8** :మండలంలోని గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఎంపీడీవో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. గ్రామంలో తలెత్తే త్రాగునీరు, పారిశుధ్యం, వీధిలైట్లు వంటి ఇతరత్రా ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు వెంటనే సోషల్ మీడియా గ్రూపుల ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా డ్రైనేజీలు చెత్తతో పేరుకుపోయినా, పంచాయతీ పారిశుధ్య కార్మికులు నిర్ణీత ప్రాంతాలకు రాకపోయినా లేదా వేసవి దృష్ట్యా ఎక్కడైనా త్రాగునీటి సమస్య ఏర్పడితే వెంటనే సమాచారం అందిస్తే స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా, రాత్రి సమయాల్లో గ్రామాల్లో ఎక్కడైనా వీధిలైట్లు వెలగకపోతే సంబంధిత ఏరియాను ఫోటో తీసి మెసేజ్ చేస్తే, మరుసటి రోజే గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అక్కడ లైట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అవసరమని, సమస్యలు తెలిసిన వెంటనే పరిష్కరించడానికి యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని ఎంపీడీవో స్పష్టం చేశారు.

## పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంకు రూ.10 లక్షలు విరాళం



**అంకుశం న్యూస్ తిరుపతి ఏప్రిల్ 8:** తిరుపతికి చెందిన శ్రీమతి కె.అనంతమ్మ పుట్టినరోజు సందర్భంగా, వారి కుమార్తె శ్రీమతి శారద తన కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంకు రూ.10 లక్షలు విరాళం అందించారు.

ఈ మేరకు విరాళం డిడిని తిరుపతిలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం ఆసుపత్రిలో డైరెక్టర్ డా.శ్రీనాథ్ రెడ్డికి దాత అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ నూతన కార్యాలయం ప్రారంభం

– ఎంపీ కేశినేని చిన్ని, తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, అధికారులతో కలసి ప్రారంభించిన రాష్ట్ర విద్యుత్తు శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అంకుశం న్యూస్ విజయవాడ ఏప్రిల్ 8:** ప్రజలకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ అందించడమేకాకుండా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. గుణదల విద్యుత్ సౌధలో ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ నూతన కార్యాలయానికి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ కె. విజయానంద్, సీఎండీ పి. పుల్లా రెడ్డి లతో కలసి మంత్రి రవికుమార్ బుధవారం ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. ఏపీసీపీడీసీఎల్ (ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్) నూతన కార్యాలయం ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. సిబ్బంది సమిష్టి కృషితో విద్యుత్ శాఖకు మంచి పేరు వచ్చిందన్నారు. సుమారు 35 నుండి 40 కోట్ల రూపాయల వ్యయంతో, 65 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక కార్పొరేట్ కార్యాలయాన్ని





నిర్మించుకున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త సబ్‌స్టేషన్ల నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలు, ఆదేశాలు అనుగుణంగా పనిచేస్తూ.. ముఖ్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం విద్యుత్ ఛార్జీలు పెంచకుండా, నాణ్యమైన విద్యుత్తును నిరంతరం అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పవర్ డిస్టర్బెన్స్ (విద్యుత్ అంతరాయం) ఉండకూడదని, లో–వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారని అందుకు అనుగుణంగా సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. .

పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ....రాష్ట్ర వ్యాప్తంగా నాణ్యమైన విద్యుత్తును ప్రజలకు అందిస్తూ మెరుగైన సేవల దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గత ప్రభుత్వ పాలనలో రైతులకు విద్యుత్తు అందించేందుకు పెట్టిన ఇబ్బందులు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అన్నారు. విజయవాడ నగరంలో కూడా అనేక ప్రాంతాల్లో అత్యాధునిక విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌లను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ద్వారా గృహ , పారిశ్రామిక విద్యుత్తు కనెక్షన్‌లకు లో ఓల్టేజీ వంటి సమస్యలు లేకుండా ప్రభుత్వం చూస్తోందన్నారు. ఇంకా నగరంలోనూ, జిల్లాలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌ల ఏర్పాటు అవసరం ఉందని, ఆయా అవసరాలను మంత్రి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారం చేస్తామన్నారు.

. కార్యక్రమం లో టెక్నికల్ డైరెక్టరు మురళీ కృష్ణ యాదవ్, ప్రాజెక్ట్స్ డైరెక్టర్ టీ వీ ఎస్ ఎన్ మూర్తి, ఫైనాన్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సి. జి.ఎమ్ లు, జిఎమ్ లు పాల్గొన్నారు.

## రైల్వే స్టేషన్, బస్ స్టాండ్‌లలో పోలీసు జాగిలంతో చెకింగ్‌లు

– జిల్లా ఎస్పీ పి.జగదీష్

– గంజాయి రహిత జిల్లాకై కట్టుదిట్టమైన చర్యలు








**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం ఏప్రిల్ 8:** జిల్లాలో గంజాయి మరియు ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడం లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోంది. జిల్లా ఎస్పీ పి. జగదీష్ అన్నారు ఇతర రాష్ట్రాలు మరియు ఇతర ప్రాంతాల నుంచి జిల్లాలోకి ప్రవేశించే రైళ్లు, బస్సులు మరియు పార్సిల్ సర్వీసులపై విస్తృత తనిఖీలు చేపట్టామన్నారు. ఈ తనిఖీలలో సి.ఐ రాజేంద్రనాథ్ యాదవ్ పర్యవేక్షణలో ఎస్ ఐ నరసింహ, ఈగల్ సెల్ అనంతపురం ఎస్సై హనుమంతు ఆధ్వర్యంలో సిబ్బంది సమన్వయంతో తనిఖీలు నిర్వహించారు. నార్కోటిక్స్ డిటెక్షన్ జాగిలం "టైగర్" సహకారంతో తనిఖీలు మరింత సమర్థవంతంగా కొనసాగించారు. స్థానిక రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ మరియు పార్సిల్ కార్యాలయాల్లో సర్ప్రైజ్ చెకింగ్‌లు చేపట్టారు. ఇతర రాష్ట్రాల నుండీ అనంతపురం మీదుగా వెళ్తున్న ప్రశాంతి, కర్నాటక ఎక్స్ప్రెస్ రైళ్లలో ప్రయాణీకులకు ఇబ్బంది కల్గకుండా చెక్ చేశారు. ఈ తనిఖీలలో అనుమానాస్పద వ్యక్తులు, అనుమానాస్పద లగేజీ బ్యాగులు, తదితరాలపై ప్రత్యేక దృష్టి సారించి పరిశీలించారు. ప్రజలు కూడా గంజాయి, తదితర మాదక ద్రవ్యాల నియంత్రణలో పోలీసులకు సహకరించాలని... ఎవరైనా మాదక ద్రవ్యాల సంబంధిత సమాచారం గమనించిన పక్షంలో వెంటనే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 లేదా అత్యవసర సేవల నెంబర్ 112 కు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ పి జగదీష్ విజ్ఞప్తి చేశారు.

## వడ్లమూడి కృష్ణారావు వర్ధంతి కార్యక్రమంలో పరిటాల సునీత, శ్రీరామ్

– హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న సునీత

– అనంతపురంలోని తన నివాసంలో వడ్లమూడికి నివాళు లర్పించిన శ్రీరామ్





**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 8:** మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత పరిటాల రవీంద్ర సోదరి భర్త వడ్లమూడి కృష్ణారావు వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. హైదరాబాద్ లోని వడ్లమూడి కుటుంబ సభ్యులతో కలసి నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. హైదరాబాద్ లోని ఘాట్ వద్ద ఆమె ఘనంగా నివాళులర్పించారు. ఇటు పరిటాల శ్రీరామ్ అనంతపురంలోని నివాసంలో తన మామయ్య వడ్లమూడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనతో తమకున్న అనుబంధం గురించి సునీత, శ్రీరామ్ గుర్తు చేసుకున్నారు. మా కుటుంబానికి ఆయన తోడుగా ఉన్నారని.. అలాంటి వ్యక్తి లేకపోవడం తమకు ఎప్పటికీ లోటుగా ఉంటుందన్నారు....

# జనగణన మహా యజ్ఞంలో భాగస్వాములు కావాలి

– అనంత డిఆర్ఓ మలోల




**అంకుశం న్యూస్ అనంతపురం, ఏప్రిల్ 8:** కేంద్ర మరియు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా జనగణన తొలి దశ ప్రారంభమైన నేపథ్యంలో, ఈ మహత్తర ప్రక్రియను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా రెవెన్యూ అధికారి మరియు జిల్లా సెన్సెస్ అధికారి ఏ.మాలోల పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్‌లో సెన్సెస్ విభాగం అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో జనగణన నిర్వహణపై ముఖ్య సూచనలు చేశారు. అనంతపురంజిల్లాలో 2027 జనగణన తొలి దశలో భాగంగా ఇళ్ల జాబితా మరియు గృహ గణన ప్రక్రియను సమర్థవం తంగానిర్వహించేందుకు క్షేత్రస్థాయి ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లకు ఏప్రిల్ 9 నుండి 25 వరకు మండల కేంద్రాలలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లా కేంద్రంలో నిష్ణాతులైన ట్రైనర్ల ద్వారా ఎంపిక చేసిన అధికారులకు శిక్షణ ఇచ్చినట్లు, ఇక ఫీల్డ్ ట్రైనర్ల ఆధ్వర్యంలో గ్రామ / పట్టణస్థాయిలోఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు. దేశ చరిత్రలో 1872లో ప్రారంభమైన జనగణనలో ఇది 16వ జనగణన కాగా, తొలిసారిగా పూర్తిగా డిజిటల్ విధానంలో వివరాల సేకరణ చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజలు తమ వ్యక్తిగత వివరాల గోప్యతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సేకరించిన సమాచారం పూర్తిగా రహస్యంగా ఉంచబడుతుందని స్పష్టం చేశారు. ఈ వివరాలు సమాచార హక్కు చట్టం ( ఆర్ టి ఐ)పరిధిలో కూడా ఇవ్వబడవని, న్యాయస్థానాల్లో సాక్ష్యాలుగా ఉపయోగించబడవని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెన్సెస్ విభాగం డిప్యూటీ తహసీల్దార్ మధుసూదనరావు, జూనియర్ అసిస్టెంట్ మొహమ్మద్ షఫీ మరియు సెన్సస్ జిల్లా ఇంచార్జ్ సూర్యవర్ధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి మూల్యాంకనం పకడ్బందీగా నిర్వహించాలి

– : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..



**అంకుశం న్యూస్అనంతపురం, ఏప్రిల్ 08 :** పదవ తరగతి మూల్యాంకనం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్ లో ఉన్న కేఎస్ఆర్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి మూల్యాంకనంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి మూల్యాంకనం ఎలా జరుగుతోంది, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా, రోజు ఎన్ని సబ్జెక్టులు ఇస్తారు, తదితర వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు లేకుండా పదవ తరగతి మూల్యాంకనం సజావుగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ ప్రసాద్ బాబు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆమడగూరు సచివాలయాన్ని తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్



**అంకుశం న్యూస్ పుట్టపర్తి, ఏప్రిల్ 08:** ఆమడగూరు మండల కేంద్రంలోని గ్రామ సచివాలయాన్ని బుధవారం జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా సచివాలయ రికార్డులను, సిబ్బంది పనితీరును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.సచివాలయంలో ఎంతమంది సిబ్బంది పనిచేస్తున్నారు, వారు సమయపాలన పాటిస్తున్నారా లేదా అనే అంశాలను అటెండెన్స్ రిజిస్టర్ ద్వారా తనిఖీ చేశారు. సిబ్బంది అందరూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆదేశించారు. ప్రతిరోజూ సచివాలయానికి ఎన్ని దరఖాస్తులు వస్తున్నాయి ,ఎన్ని సేవలు నిర్ణీత గడువులోగా పరిష్కారమవుతున్నాయి, అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సేవలందించడంలో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులపై ఎంపీడీఓతో చర్చించారు. కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని, ఫీల్డ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జలధార' మరియు 'జలహారతి' కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. నీటి సంరక్షణ పనులు మరియు తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సచివాలయ వ్యవస్థ పనిచేయాలని, ఇందులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జేసీ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఆమడగూరు తహశీల్దార్, ఎంపీడీఓ, సచివాలయ ఈఓడీఓ మరియు ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వల్లభనేని సుబ్బారావును పరామర్శించిన ఎంపి కేశినేని చిన్ని



**అంకుశం న్యూస్ (విజయవాడ) : ఏప్రిల్ 8 :** ఉమ్మడి కృష్ణాజిల్లా మాజీ అధ్యక్షులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ వల్లభనేని బాబూరావును విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) బుధవారం పరామర్శించారు. అనారోగ్య కారణాలతో పటమటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సుబ్బారావును ఎంపీ పరామర్శించి వైద్య చికిత్స అందుతున్న తీరు, ఆరోగ్య పరిస్థితులను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వెంట టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొట్లూరి దర్శిత్, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సొంగా సంజయ్ వర్మ తదితరులు ఉన్నారు.

# ఉపాధి పనులు వేగంగా చేయండి

**- ఉపాధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్**

**అంకుశం న్యూస్ పుట్టపర్తి ఏప్రిల్ 8:** శ్రీ సత్య సాయి జిల్లా బుక్కపట్నం మండలంలోని బుక్కపట్నం గ్రామ పంచాయతీ పరిధిలో గల కువ్వకొండ ప్రాంతంలో బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా గంగమ్మ మూల ప్రదేశంలో జరుగుతున్న ఖండిత కందకాలు (లా) పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల హాజరు పట్టికను తనిఖీ చేసి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పని నాణ్యతను అంచనా వేశారు. అనంతరం కూలీలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ఉపాధి పనుల వేగం పెరగాలని, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారుఎండలు ఎక్కువగా ఉన్నందున





ఉపాధి పనుల వద్ద కూలీలకు ఖచ్చితంగా నీడ, తాగునీరు మరియు మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలి.నిర్దేశించిన లక్ష్యం మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలి.క్షేత్రస్థాయిలో పనులు నిబంధనల ప్రకారం జరిగేలా పర్యవేక్షించాలి.గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు గరిష్టంగా ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ప్రస్తుత నెలకు సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించింది. ఈ మేరకు ఉపాధి హామీ పథకంలో భాగంగా క్షేత్రస్థాయిలో పనుల వేగాన్ని పెంచాలని , ప్రతిరోజూ పని ప్రదేశాల్లో 77,000 మంది కూలీలు హాజరయ్యేలా చూడాలని లక్ష్యంగా,నెల ముగిసే సమయానికి మొత్తం 19 లక్షల పని దినాలను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఎంఎ పిడి విజయేంద్ర ప్రసాద్ ,పుట్టపర్తి క్లస్టర్ ఏపీడీ వి. రమేష్ బాబు, ఏపీఓ శ్రీనివాస్ రెడ్డి, ఈసీ మంజునాథ్, ప్లాంటేషన్ సూపర్వైజర్, టీఏలు మరియు ఎఫ్ఏలు పాల్గొన్నారు.

# అనంత ప్రభుత్వాసుపత్రిలో ఘనంగా మదర్ మిల్క్ బ్యాంక్ వార్షికోత్సవం

**- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా, సీఎస్ఆర్ ఫండ్స్ దాతలు**

**- ఇదే స్ఫూర్తితో బ్లడ్ బ్యాంక్ సేవలు మరింత మెరుగుపరుస్తామన్న ఎమ్మెల్యే**

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 8:** ఎంతో మంది పిల్లల్ని కాపాడుతూ తల్లిపాలు దానం చేస్తున్న ప్రతి మాతృమూర్తికి పాదాభివందనం చేస్తున్నట్లు.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో అనంత మదర్ మిల్క్ బ్యాంక్ మొదటి వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, సిఎస్ఆర్ ఫండ్స్ దాతలు, సూపరింటెండెంట్ మల్లీశ్వరి, ఆర్ఎంఓ హేమలత, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులతో పాటు ఇతర వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ముందుగా మదర్ మిల్క్ బ్యాంకు ను ఎమ్మెల్యే, ఎంపీ పరిశీలించారు. అక్కడ పాలు దానం చేస్తున్న మహిళలకు చేతులెత్తి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మదర్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటు చేసిన ఏడాదిలోనే రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపినందుకు అక్కడ సిబ్బందిని, వైద్యుల్ని ప్రత్యేకంగా ఎమ్మెల్యే, ఎంపీ అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ సరిగ్గా ఏడాది క్రితం సిఎస్ఆర్ ఫండ్స్, ఎంపీ ఫండ్స్ తో ఈ మదర్ బ్యాంక్ ను ఏర్పాటు చేసినట్లు






తెలిపారు. రాష్ట్రంలోనే ఇది మూడవ మదర్ మిల్క్ అని చెప్పారు. ప్రారంభించిన ఏడాదిలోనే రికార్డు స్థాయిలో 480 లీటర్లు సేకరించడం మామూలు విషయం కాదన్నారు. అంతే కాకుండా 4వేల మంది పిల్లలకి అందించారన్నారు. ఎంతో మంది చిన్నారుల ప్రాణాలను కాపాడారన్నారు. దీని వలన పిల్లల మరణాలు కూడా తగ్గినట్లు ఎమ్మెల్యే చెప్పారు. నలుగురికి జన్మనిచ్చిన ఓ మహిళ 5వ కాన్పులో చనిపోయారన్నారు. ఆ బిడ్డ కేవలం 500గ్రాములు ఉంటే.. ఆ చిన్నారికి ఈ మదర్ మిల్క్ బ్యాంకు ద్వారా పాలు ఇచ్చి కాపాడారన్నారు. ఇతర ప్రైవేట్ ఆస్పత్రులకు కూడా ఇక్కడి నుంచి తల్లిపాలు దానం చేస్తున్నట్లు చెప్పారు. ఇలా తల్లిపాలు దానం చేసే ప్రతి మహిళకు ఏమిచ్చినా.. రుణం తీర్చుకోలేమని ఇది ఇలాంటి అవకాశం రావడం వారికి కూడా పూర్వజన్మ సుకృతం అని అభిప్రాయపడ్డారు. మదర్ మిల్క్ బ్యాంక్ తరహాలోనే బ్లడ్ బ్యాంక్ ను కూడా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలుపుతామన్నారు. ఇక్కడ కొన్ని ఇబ్బందులు ఉన్నాయని.. వాటిని మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. మరోవైపు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తల్లిపాల కంటే శ్రేయస్కరం మరొకటి లేదన్నారు. కోట్లు విలువ చేసే మందుల కంటే.. తల్లిపాలే దివ్యఔషదం అని అభిప్రాయపడ్డారు. దివ్య ఔషదం లాంటి తల్లిపాల లోటును తీర్చేందుకు ఏడాది క్రితం ఈ మదర్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్జాస్ పరిశ్రమ వారు 50లక్షలు, ఇతర సిఎస్ఆర్ ఫండ్స్ తో పాటు తాను కూడా 10 లక్షలు ఇచ్చినట్లు గుర్తు చేశారు.

# అమలాపురం గడియార స్తంభం వద్ద వైసీపీ నాయకుల నిరసన






**- ఏబీఎన్ రాతలు అభ్యంతరకరం అంటూ ఆరోపణ**

**- మండపేట నుండి పలువురు నేతలు హాజరు**

**- పోలీసులు అడ్డుకోవడంతో స్వల్ప వివాదం**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 08:** వైసీపీ మహిళలపై ఏబీఎన్ రాతలు అభ్యంతరకరంగా ఉన్నాయని ఆరోపిస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోన సీమ జిల్లా వైసీపీ నేతలు అమలాపురం గడియార స్తంభం సెంటర్ వద్ద ఆందోళనకు దిగారు. పార్టీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కోనసీమ జిల్లా కేడర్ తో పాటు మండపేట నియోజకవర్గ వైసీపీ నేతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సభ్య సమాజం సిగ్గుపడేలా ఏబీఎన్ రాధాకృష్ణ రాతలు ఉన్నాయంటూ వైసీపీ నేతలు మండిపడ్డారు. తక్షణమే ఈ రాతలకు క్షమాపణ చెప్పాలనీ డిమాండ్ చేశారు. సమస్యను జాతీయ మహిళా కమిషన్, జాతీయ ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా జిల్లా ఎస్పీ కి పిర్యాదు చేసేందుకు వెళుతున్న వీరిని పోలీస్ కు అడ్డుకోవడంతో స్వల్ప తోపులాటలు చోటు చేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైసీపీ యువనేత తోట పృధ్వి రాజు, రామచంద్రపురం నియోజవర్గ వైసీపీ ఇన్చార్జ్ పిల్లి సూర్య ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట అయ్యప్ప, నియోజవర్గ ఆర్టిఐ విభాగ అధ్యక్షులు మందపల్లి రవికుమార్, జిల్లా యువజన విభాగ కార్యదర్శి కోణాల సుభాష్ చంద్రబోస్, జిల్లా కార్యదర్శి టేకుమూడి శీను, తణుకు అశోక్ తదితరులు పాల్గొన్నారు

## అనంతలో 74వ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ దగ్గుబాటి ప్రసాద్

**- ముగ్గురు సిబ్బందే ఉండటంపై ఆరా..నేరుగా ఫోన్ చేసిన ఎమ్మెల్యే**

**అంకుశం న్యూస్ అనంతపురం ఏప్రిల్ 8:** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రజా సమస్యలపై ఫోకస్ చేస్తూ... మరోసారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నగరంలోని 34వ డివిజన్ లోని 74వ సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యే సచివాలయానికి వెళ్లిన సమయంలో కేవలం ముగ్గురు మాత్రమే సిబ్బంది కనిపించారు. 10మంది ఉండాల్సిన చోట ముగ్గురే ఎందుకు ఉన్నారని ఆయన ప్రశ్నించారు. ఇందులో నలుగురు ఫీల్డ్ విసిట్ వెళ్లారని.. మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఫీల్డ్ లో ఉన్నవారికి ఫోన్లు చేసి ఏ పని మీద వెళ్లారన్న అంశాల గురించి తెలుసుకున్నారు. ఆ తర్వాత సచివాలయంలో హాజరు శాతాన్ని, పీజిఆర్ఎస్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. ఇప్పటివరకు ఎప్పుడెప్పుడు ఫిర్యాదులు వచ్చాయి..ఎన్ని ఫిర్యాదులకు పరిష్కారం చూపించారన్న అంశాల గురించి కూలంకుశంగా తెలుసుకున్నారు. సచివాలయానికి సిబ్బంది సమయానికి రావాలని.. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై స్పందన వేగంగా ఉండాలన్నారు. అదే సమయంలో ప్రజలతో గౌరవంగా మాట్లాడాలని.. ఎక్కడ ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల ఆధ్వర్యంలో ఈ వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. ఇప్పుడు ప్రతి



సచివాలయంలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థపై ప్రత్యేకంగా మానిటరింగ్ ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ లో ఎక్కువగా రేషన్ కార్డులు, పింఛన్ల మీద దరఖాస్తులు వచ్చాయని.. త్వరలోనే వీటిని మంజూరు చేస్తారని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు.

## వికాస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్‌లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం




**అంకుశం న్యూస్ విజయవాడ ఏప్రిల్ 8:** వికాస్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్‌లో చీూా యూనిట్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ట్రాఫిక్ సీఐ ఎం. ప్రభాకర్ పాల్గొని విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా చీూా విద్యార్థులు ప్లకార్డులు చేతబట్టి "హెల్మెట్ ధరించండి -- ప్రాణాలను కాపాడుకోండి", "సీట్ బెల్ట్ తప్పనిసరి", "డ్రైవింగ్ సమయంలో మొబైల్ వాడొద్దు" వంటి నినాదాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ శ్రీ ఎం. ప్రభాకర్ మాట్లాడుతూ, యువత ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం, ఓవర్ స్పీడ్, మొబైల్ వినియోగం వంటి అలవాట్లు ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.ఎస్. శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నియమాలు పాటించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. కళాశాల కార్యదర్శి ఎన్. సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## ఉపాధి లక్ష్యాలను అధిగమించాలి - ఎంపీడీఓ బి. విజయలక్ష్మి



**రాప్తాడు అంకుశం న్యూస్ ఏప్రిల్ 8:** మండలంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లక్ష్యాలను నిర్దేశించిన సమయానికి చేరుకోవాలని ఎంపీడీఓ బి. విజయలక్ష్మి సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో వారపు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలో గ్రామాల్లో ఉపాధి అవసరమైన వారిని గుర్తించి, ప్రభుత్వం కల్పిస్తున్న పనుల గురించి వారికి వివరించి, వారు పనికి వచ్చేలా (లేబర్ మొబలైజేషన్)పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇటీవల మన రాప్తాడు మండలం 32వ స్థానంలో ఉండేదని, ప్రస్తుతం ప్రతి గ్రామంలోనూ ఉపాధి పనులకు వచ్చే కూలీల సంఖ్యను పెంచి, మండల టార్గెట్‌కు అనుగుణంగా పనులు జరిగేలా చూడాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన మొబైల్ యాప్ పనితీరు, దాని ద్వారా హాజరు నమోదు ప్రక్రియపై సిబ్బందికి దిశానిర్దేశం చేస్తూ, సాంకేతిక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కూలీలకు కల్పించాల్సిన సౌకర్యాలు, పనుల నాణ్యత విషయంలో రాజీ పడకూడదని, క్షేత్రస్థాయిలో సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు. మండల అభివృద్ధిలో ఉపాధి హామీ పథకం కీలకమని, సిబ్బంది సమన్వయంతో పనిచేసి రాప్తాడు మండలాన్ని జిల్లాలోనే ముందు వరుసలో నిలపాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏపీవో సావిత్రి, ఈసీ మురళి, టెక్నికల్ అసిస్టెంట్లు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## బలభద్రపురంలో రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి.

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఏప్రియల్ 08:** బిక్కవోలు మండలం బలభద్రపురంలో రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల, బలభద్రపురం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.



## 10 లక్షల వ్యయంతో ఇందిరమ్మ కాలనీలో సంస్కృతి సేవా సమితి ఆర్వో ప్లాంట్ ప్రారంభం !

**అంకుశం న్యూస్ ధర్మవరం ఏప్రిల్ 8:** ధర్మవరం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ ప్రజల దశాబ్దాల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించింది. గౌరవ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ గారు స్థాపించిన సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో 10 లక్షల రూపాయల



భారీ వ్యయంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఆర్వో (లా) ప్లాంట్ నేడు ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఈ అభివృద్ధి కార్యక్రమాన్ని గౌరవ మంత్రి గారి సతీమణి శ్రీమతి త్రివేణి స్వయంగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీమతి త్రివేణి గారు మాట్లాడుతూ.. కాలనీ ప్రజలు శుద్ధమైన తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులను గమనించిన మంత్రి గారు వెంటనే స్పందించి, ప్రజల ఆరోగ్యమే ప్రాధాన్యంగా ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు చిన్నారులు సురక్షితమైన తాగునీటిని పొందడం ద్వారా రోగాల బారి నుండి తప్పుకోవచ్చని, ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన నీరు అందించడమే మంత్రి గారి లక్ష్యమని శ్రీమతి త్రివేణి వివరించారు. ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ, ఇప్పటికే ఎన్నో గొప్ప సేవా కార్యక్రమాలను విజయవంతంగా చేపడుతున్న సంస్కృతి సేవా సమితి.. ఇప్పుడు ఇందిరమ్మ కాలనీ ప్రజల దాహార్తిని తీరుస్తూ తన సేవాభావం మరోసారి చాటుకుంది.